# కర్తవ్యము

ఉష భర్తతో చాలాసంతోషముగా కాలము గడపుచుండెను. భర్త యామెను చాల ప్రేమానురాగములతో చూచుచుండెను. ఆయన తను ఎక్కడకు వెళ్లిన యామెను గూడా వెంటతీసుకొని వెళ్లుచుండెడివాడు. ఉష యేమైన భర్తను గారడీ చేసి లోబర్చుకుండాయని చాలమంది స్త్రీలు అనుకొనేవారు. ఒకరోజు ఉష స్నేహితురాలు ఆమెను ఏమమ్మా నీభర్త నిన్ను యింత ప్రేమగా చూచుటకు కారణమేమి ? నీవేమైనా వుపాయము చేసిన నాకుకూడ చెప్పుము. నేనుకూడా అట్లు చేసెదను యని ప్రశ్నించినది. ఆమె యా ప్రశ్న విని నవ్వెను. ఇట్లు భార్యా భర్తలిరువురు సంతోషముగా కాలము గడుపుచుండిరి.

ఒకరోజు ఉష భర్తసమేతముగా హరిహరక్షేత్రము అను వుత్సవము దగ్గరకు వెళ్లెను. అక్కడనుండి షికారు కొరకు భార్యా భర్త లిరువురు ఒకచిన్న నావ నెక్కిరి. వుత్సవమునకువచ్చిన యింకా మరికొందరు నావ నెక్కుటకువచ్చిరి. కాని పల్లెవాడు వారి నెక్కించు కొనుటకు నిరాకరించెను. అందరూ పల్లెవానిమాట నిరాకరించి నావనెక్కిరి. నావ సరిగా మధ్యకు వచ్చునప్పటికి బరువు యెక్కువై వూగ నారంభించెను. అది చూచి పల్లెవాడు ప్రయాణీకు లందరకు నావ మునుగ నున్నదనియూ, మీ ప్రాణములను రక్షించు కొనుడనియూ చెప్పెను. అందరూ ప్రాణరక్షణకై నది యీది వొడ్డుచేరిరి.

నావమీద, ఉషయూ, ఆమె భర్తయూతప్ప మరి యెవరునులేరు. ఆమెగుండె కొట్టుకొన సాగెను. ఉషనుగురించి యేమీ ఆలోచన లేకుండా, ఆమె భర్త ఈదుకొని తన ప్రాణరక్షణకొరకు ఒడ్డుచేరెను. ఆమె ప్రాణములకు ఆశవదలుకొని భర్తతోపాటు ప్రాణములు గోల్పోవుటకు భగవంతుని ప్రార్థించసాగెను. ఆ తుదిసారి భర్తను ఆలింగనము చేసుకొనుటకు చేతులు చాచెను. కాని అంతకు పూర్వమే భర్త నావనుండి దుమికి ఒడ్డు చేరెను.

ఉష నావమీద స్పృహతప్పి పడిపోయెను. భగవంతుని దయవలన నావ తేలిక యగుటచే ఒడ్డుచేరెను. ఇదిఅంతయూ చూచుచున్నవారిలో కొంతమంది వచ్చి యీమెను వొడ్డుచేర్చి ఉపచారముచేయుటకు మొదలుపెట్టిరి. తరువాత కొంత సమయమునకు యీమెకు తెలివివచ్చెను. ఇది యంతయూ చూచుచున్న ఆమె భర్త పిచ్చివానివలె నిలబడిపోయెను.

ఆమెలేచి భర్తవంక చూచెను. యేమేమో ఆలోచించుచూ భర్తతో తనయింటికి వెళ్లెను. అప్పటినుండి ఆమెభర్త అవమానమును భరించలేక రోగగ్రస్థుడయ్యెను. రాను

రాను రోగమభివృద్ధియై క్షయలోనికి మారెను. డాక్టరు బ్రతుకదని చెప్పెను. ఒక రోజు ఆమెభర్త పాదములచెంత కూర్చుని యేడ్చుచుండెను. ఇంతలో పిల్లవాడు యేడ్చు శబ్దము నాలకించి పిల్లవాని దగ్గరకు వెళ్లెను. బయట భూకంపమని కేకలు వినబడెను. యిల్లుకూడా కంపించినది. అప్పుడు ఉషయొక్క భర్త ఆమెనుపిలిచి "ఉషా, నీవు పిల్లవానితోసహా నీప్రాణములను, రక్షించుకొనుము. నేను లేవలేను" యని చెప్పెను. ఉష వెంటనే పిల్లవానిని బయటచేర్చి భర్తను రక్షించుటకై లోనికివెళ్లెను. కాని వ్యర్థము. యిల్లు కూలిపోయెను. భార్యభర్త లిరువురూ ఒకరిమీద యొకరు పడి చనిపోయిరి. ఉషకు తనబిడ్డ యోగక్షేమముల గురించి భగవంతుని ప్రార్థించునంతటి వ్యవధికూడా లేకపోయెను. చూడండి; ఉష స్త్రీయైకూడా తన కర్తవ్యమును నెరవేర్చుకొనెను.

మూలం : కమలాదేవీ చౌధ్‌రాణి — అనువాదం : యం. కస్తూరీదేవి.

బెంగుళూరులోనా?

శాస్త్రీస్ హొటల్‌లో బసచెయ్యండి

హోటల్ బృందావన్, హైగ్రౌండ్స్‌హోటల్, రేస్‌కోర్సుయెదుట

బస చేయదగినది. పేరుకుతగ్గ ప్రాశస్త్యముగలది ఇదొక్కటే. ఒకమారువచ్చి చూడదగినది.



నవీనమయిన అన్ని ఏర్పాట్లతోను, సౌకర్యములతోను అలరారు గొప్పవసతి గృహమిది.

ఆంధ్రుల నవీన సర్వజనామోదమందిన హోటలు

శాస్త్రీస్ హోటల్, చిక్‌పేట్, బెంగుళూరు సిటీవారి నిర్వహణక్రింద ప్రారంభింపబడినది.